REGD. NO. M. 3152

27-11-53 శుక్రవారం

ESTD: 1930
# జమీన్‌రైతు
THE ZAMIN RYOT. NELLORE.

2 అణాలు

| సంపుటి 25 | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు<br>సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 48 |
| --- | --- | --- |

## రామాయపట్నంవద్ద సముద్రంలో కావలి విద్యార్థి దుర్మరణం!

11 తేది కావలినుండి కొందరు హైస్కూలు విద్యార్థులు రామాయపట్నం సముద్ర తీరానికి విహారానికై వెళ్ళారు. అందులో కొందరు సముద్రంలో స్నానం చేయుచుండగా, అయిదవఫారం విద్యార్థి గొల్లమూడి కోటారెడ్డి మునిగి పోయాడు. మరుసటిరోజు అచ్చటికి మైలుదూరంలో అతని కళేబరం తేలింది.

—ఇస్కా వసంతకుమార్, కావలి.

# రాజధానివిషయంలో కాంగ్రెస్ తుదిప్రయత్నం!

## కర్నూలునుండి శ్రీ గోపాలరెడ్డిగారికి పిలుపు: పయనం

గత మూడుమాసాలుగా ఆంధ్రదేశాన్ని తికమకపెడ్తున్న రాజధాని సమస్య, యీ పత్రిక పాఠకుల దృష్టికి వచ్చేలోగా అటో-ఇటో తేలిపోతుంది.

గతవారం ప్రసంగంలో రాజధాని విషయం తేలిపోయినా, కమ్యూనిస్టులు, లోక్ పార్టీవారు, సోషలిస్టులు, కడకు కాంగ్రెసుపార్టీకి చెందినవారుకూడా సవరణలు ప్రతిపాదించారు.

కమ్యూనిస్టులు; కాంగ్రెసుసభ్యులు దశరథ రామయ్య; వావిలాల గోపాలకృష్ణయ్య గారలు ప్రతిపాదించిన మూడు సవరణలలో శాశ్వత రాజధానిని 1954 ఏప్రిలు 1 తేది లోపుగ విజయవాడ - గుంటూరుకు మార్చాలని సూచిం

### ఆంధ్ర భావతరంగాలు

★

[మా రాజకీయపరిశీలకుడు]

చారు. లోక్ పార్టీవారు మార్చవలసిన గడువు 1954 అక్టోబరు 1 తేది, ప్రజా సోషలిస్టులు 1955 ఏప్రిల్ 1 తేదిగా సూచించారు.

వీటన్నిటినిబట్టి చూస్తే శాశ్వత రాజధాని విజయవాడ - గుంటూరకేనని అందరి మధ్య ఏకాభిప్రాయం వుంది. కాని గడువు విషయములో మాత్రం విభిన్నత కనబడుతుంది. వీటిలో యెన్ని సవరణలు ప్రవేశపెట్టబడతాయో, రాజధానిమార్పుకోరేవారు ఏ గడువు విషయమై ఏకాభిప్రాయానికి రాగలరో, ఏ గడువు నెగ్గుతుందో చూడవలసివున్నది.

★

శాసనసభలోని అన్ని రాజకీయపార్టీలు కాంగ్రెసుతో కూడా - ఒక్క విషయాన్ని అంగీకరిస్తున్నాయి. కర్నూలు తాత్కాలిక రాజధానేనని అందరూ ప్రకటించారు. కాని శాశ్వత రాజధాని విషయంలోనే అభిప్రాయ భేదాలు కనిపిస్తున్నాయి. ఇప్పుడు సవరణలు ప్రతిపాదించినవారు శాశ్వతరాజధాని నిర్ణయం యిప్పుడే జరగాలని పట్టుబట్టుతున్నారు. కాంగ్రెసుపార్టీ మాత్రం విశాలాంధ్ర విషయం



మద్రాసు హైకోర్టు న్యాయమూర్తిగా నిన్న ప్రమాణస్వీకరించిన జస్టిస్ కె. ఉమామహేశ్వరంగారు

తేలేవరకు వేచివుండాలని ప్రకటిస్తున్నది. అంటే కర్నూలునుండి ఒకేసారి హైదరాబాదుకు రాజధాని మార్చాలనేది కాంగ్రెసుపార్టీ వైఖరిగా కన్పిస్తుంది. మార్పును కోరేపార్టీలుకూడా విశాలాంధ్రకు హైదరాబాదు రాజధానిని అంగీకరించినా, అంతవరకు వేచివుండుటకు సమ్మతించడంలేదు.

కర్నూలును వ్యతిరేకించేవారు తక్షణం రాజధాని మార్పును కోరడంలోకూడా కారణం వున్నదంటారు. తాత్కాలిక రాజధాని అని చెప్పి - హైదరాబాదు ఆంధ్రలో చేరుటకు అలభ్యమయ్యే పక్షంలో, లేక విశాలాంధ్ర సమీప భవిష్యత్తులో యేర్పడే అవకాశంలేని సందర్భంలో - కర్నూలునే శాశ్వతరాజధానిగా చేయుటకే వుద్దేశ్యం రాయలసీమవారి కుందని, అందువల్ల శాశ్వత రాజధాని నిర్ణయం వెంటనే జరగాలని పట్టుపడుతున్నారు.

వీరు యిలా అభిప్రాయపడడానికి సంజీవరెడ్డి ప్రభృతుల ప్రకటనలే కొంతవరకు కారణంగా వుంటాయి. శాశ్వతరాజధాని నిర్ణయానికి అవకాశం కల్పించిన రాష్ట్రకాంగ్రెస్ తీర్మానానికి సంజీవరెడ్డిగారు వేరువిధంగా అర్థం చెప్పారు. కర్నూలునుండి రాజధాని మారితే అది హైదరాబాదుకేగాని, వేరొకచోటికిరాదని ఆయన స్పష్టంగా ప్రకటించారు. ఇది రాష్ట్రకాంగ్రెస్ తీర్మానానికి విరుద్ధంగదా!

మేము ఇదివరకు రెండుమూడుపర్యాయాలు రాష్ట్రకాంగ్రెస్ తీర్మానవుద్దేశ్యాన్ని వివరించి వుంటిమి. విశాలాంధ్రకు హైదరాబాదు రాజధానియైనా, హైదరాబాదు వచ్చేవరకు వేచివుండ అక్కరలేదని, యీలోగా శాశ్వతరాజధానిగా వేరొకపట్టణాన్ని నిర్ణయించుకొని,

● తరువాయి 6 వ పేజీలో

### చందా లెగ్గొట్టిన పెద్ద మనుష్యులు

చందా నెం. 7494 కె. సుబ్బారెడ్డిగారు
అనుమకొండపాళెం
చినక్రాకపోస్టు - కావలితాలూకా.

వీరు 1945 నుండి చందాదారులుగా వున్నారు. 23—2—1949 వరకు రు. 7—3—0 చందా, ఇప్పటివరకు ఖర్చులు 2-12-3, కుల్లా 9-15-3 లు బాకీయున్నారు.

చందాకొరకు 10 పర్యాయములు కార్డులు వ్రాశాము.

ముందుగా కార్డులు వ్రాసి 7 పర్యాయములు వి.పి. లు పంపుకొన్నాము. చందా చెల్లించడంగాని, చివరకు ఒక కార్డు ముక్క వ్రాయడంగాని లేదు. పత్రిక అక్కరలేకపోతే ఆ విషయం వ్రాయవచ్చును. లేదా వలానప్పుడు పంపుతానని వ్రాయవచ్చును; లేదా నేను యివ్వలేనని వ్రాయవచ్చును. ఏదిలేకుండా యీ విధముగా శ్రమపెట్టడం ధర్మమా? ఈలాటి కారణాల్తో పల్లెటూళ్లలో పత్రికాప్రచారం తగ్గిపోతున్నది.

పత్రికాపాఠకులు యీ కనీసధర్మాన్ని గుర్తించాల. పత్రికతెప్పించుకుంటే చందా నికరంగా చెల్లించాల. అక్కరలేకపోతే వెంటనే వ్రాయాల. ఆ విధంగా చేయకపోతే చాలా నీచంగా వుంటుంది. నాగరక ప్రపంచంలో సభ్యతవుండదు.

చందాదారులందరు యీ మర్యాదను గుర్తిస్తారని నమ్ముతున్నాము. పై పెద్దమనిషి ఇంతటనైనా తన చందాను పంపి సాయపడుగాక.

—నెల్లూరు వెంకట్రామానాయుడు,
మేనేజింగ్ ఎడిటర్,
జమీన్‌రైతు - నెల్లూరు.

## అధికాహారోత్పత్తికి సాధనం శ్రేష్ఠమైన ఎరువులే!

INDO-AGRI LIMITED
STAR
FERTILISERS
BRAND
SHAW WALLACE & Co. Ltd. MANAGING AGENTS MADRAS

అన్ని పైర్లకు అత్యంత వుపయోగకరమైనవి. ఒక్కసారి వాడి చూచిన ప్రతిరైతు వాటిశ్రేష్ఠతను - ప్రత్యేకతను గుర్తించగలరు.

క్రొత్తగోతాలు - సీల్డుబస్తాలు - 80 పౌన్లు వుంటుంది.

శాస్త్రజ్ఞులచే ఆవడి ఫ్యాక్టరీలో తయారుకాబడు మేటి యెరువులు.

మా ★ రక్క
షావాలెస్
ప్యాడిమిక్చర్

— నెల్లూరుజిల్లా డిస్ట్రిబ్యూటరు —

చుండూరు సుబ్బయ్యశెట్టి - - - హెడ్డాఫీసు:- నవాబుపేట - నెల్లూరు

బ్రాంచీలు:- కొడవలూరు (శ్రీ దూడల రంగయ్యగారి మిషనులో) :: స్టోనాహవుస్ పేట:- శ్రీ బొండా వెంకటసుబ్రహ్మణ్యము - వప్పలపిది.

# ఆంధ్రులూ వేలెత్తిచూపే సమయం వస్తుంది....!

## మహారాష్ట్ర వాద వివరాలలో మరాఠీ మంత్రులమధ్యనే విభేదాలు!

[ ఈ వ్యాఖ్యాన పూరితమైనట్టి, వార్తలతో గూడినట్టి లేఖను కర్నూలులో ఆంధ్ర రాష్ట్ర శాసనసభయొక్క మొదటి సమావేశము ఆరంభమగుటకు పూర్వపు రోజున (ఆదివారము 22-11-53 న) వ్రాయుచుంటిని.]

బొంబాయి నగరంలో అనేకులు ఆంధ్ర రాష్ట్ర నిర్మాణ విశేషములను ఆశ్చర్యముగ గమనించుచున్నారు. ఇటీవల నేను హైదరాబాదు నగరానికి వెళ్లియుండినపుడు అక్కడివారు అనేకులను ఆంధ్రవార్తలను ఆశ్చర్యంగా పరికించేవారు. మనరాష్ట్ర కబుర్లను పత్రికలద్వారా తెలిసికొని పలువురు పరిహసిస్తున్నారనికూడ నాకు గడచిన వారాంతమున ఢిల్లీనుండి కబురందింది. ఈ ఆశ్చర్యము సహజమే. కాని ఇతర రాష్ట్రాలలో, బొంబాయిలో జరిగే వ్యవహారాలు అన్నీ సాక్షిగా జరుగుతున్నాయా అని మనం ఆలోచించాలి.

బ్రిటిషు పరిపాలన మన దేశంలో నున్నంత కాలం మనము స్వరాజ్య సమస్యకై, ఆంధ్రులము ఆంధ్రరాష్ట్రానికై—ముఖ్యంగా సర్కారు జిల్లాలవారు—పోరాడినాము కాని చిన్నచిన్న సమస్యలనుగూర్చి ఎక్కువ విమర్శించినాము కాము. కొంతవరకు భయము చేరి ఉండేది. లక్ష్యము ఒకటి ముఖ్యంగా ఉండేది. కాని బ్రిటిషుపరిపాలన ఆగిపోవటంతోటి మన లక్ష్యమునుగూడ కొంత మనమూ మరచిపోయినాము.

కన్నడులు — మైసూరువారు, బళ్లారి భాగ ప్రాంతములవారు— మైసూరు రాజ్యంలో చేరటానికి ఒప్పుకున్నారు. బొంబాయిరాష్ట్రంలోని కన్నడులలో అంత ఐక్యభావం ఇంకా ఏర్పడలేదు. బీజపూరు, ధార్వాడు, ఉత్తర కన్నడ, బెల్గాంజిల్లాలవారు మైసూరుకు పోతే తమ ప్రాముఖ్యత పోతుందేమోయని సంకోచిస్తు న్నారు.

ఆంధ్ర రాష్ట్రానికి వ్యగ్రోత్సాహంతో ఎక్కువ పోరాడినవారు సర్కారుజిల్లాలవారు. మొదట పద్దని తరువాత చాలవరకు తటస్థంగా వుండినవారు రాయలసీమవాసులు. రాష్ట్రం శుష్క సూత్రాములే అని మిన్నకుండినవారు నెల్లూరు జిల్లావారు. అనగా సర్కారు జిల్లాలలో రాష్ట్ర వాంఛరొండల ఎక్కువ ఉత్సాహమును ప్రదర్శించినవారు, రాయలసీమలో

శ్రీ
భైరవరసు
హనుమంతరావు
( బొంబయి )

అందరును తటస్థంగా ఉండిరని కాని, నెల్లూరు వారిలో ఆంధ్రరాష్ట్రవాదపరులు ఏర్పడియుండ లేదని కాదు. అధిక సంఖ్యాక వర్గము ఎట్లుండెననియే ప్రస్తుతవాదము.

అలాగునసే బొంబయిలోని కన్నడజిల్లాలలో ప్రత్యేక కన్నడరాష్ట్రము విషయమై ధార్వాడుజిల్లాకున్నంత ఉత్సాహము బెల్గాముకు లేదు. ఉత్తరకన్నడ కొంత తటస్థంగానేవుంది. బీజపూరువారు మనపక్క జిల్లాలు అనుభవించే కష్టసౌఖ్యాలను మనం అనుభవింపకపోతామా అని వున్నారు. కాని బొంబయి రాష్ట్రములోని కన్నడప్రాంతములన్నియు గూడ కన్నడరాష్ట్రమును కోరుచున్నట్లే ఉద్య

## ఆంధ్రలోని వినోదాలు బొంబయిలోగూడా కన్పిస్తున్నాయి!

మద్రాసు తమిళ్ జిల్లాలకుగాని, ఆంధ్ర జిల్లాలకుగాని మధ్యనుండినది కాదు. కాని సమష్టి మద్రాసురాష్ట్ర ముఖ్యస్థానమును మద్రాసునుండి మార్చి ఏ విజయవాడలోనో ఉంచుమని మన ఆంధ్రులు కోరియుండలేదు; అలాగే ఏ మధుర లేక తిరుచునాపల్లిలోగాని యుంచుమని తమిళ్ సోదరులునూ గోరలేదు.

అలాగునసే బొంబయి నగరము అనేక మహారాష్ట్ర జిల్లాలకూ, గుజరాతీ జిల్లాలకూ, కన్నడజిల్లాలకూ దూరంగా ఉంది. సమష్టి బొంబయిరాష్ట్రానికి మధ్యలోలేదు ముఖ్య స్థానం. కాని ముఖ్యస్థానం విషయమై బ్రిటిషు పరిపాలన యుండినంతకాలము ఎక్కువ వివర్శలు జరిగియుండలేదు.

మహాశయుడు శ్రీ పొట్టి శ్రీరాములు గారిం చిన మహాయజ్ఞముతోటి మనదేశ ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూకు హృదయ సంచలనము కల్గినది. తరువాత కన్నడులయందు, మహారాష్ట్రులయందు, ఇటీవల గుజరాతీలయందు సంచలనం కల్గినది.

మము కొహాటముగ నడిపింపబడుచున్నది.

మహారాష్ట్రులకు ఇటీవల నాగపూరు రాజీ కొంతవరకు సాయపడినది.

ఆంధ్రపత్రికా స్థాపకులూ, మొదటి సంపాదకులునూ అయిన దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావుగారి "శ్రీ బాగు" బంగాళాలో 1937 వ సంవత్సర జరిగిన ఒడంబడిక సర్కారు — రాయలసీమకు అప్పట్లో కొంతకొంత ఆశలను కల్గించినది. నెల్లూరు జిల్లాకు అప్పుడూ ఆశకలుగలేదు. ఆంధ్రరాష్ట్ర మేర్పడిన పిమ్మట సర్కారులవారుగాని, రాయలసీమవారుగాని గొప్పగనో, గొప్పగనో ఆనందమును చూపినట్లు తామును ఆనందమును చూపటానికి నెల్లూరువారుగాని, భారత ప్రభుత్వముగాని, ప్రస్తుత మంత్రివర్గముగాని ఎట్టి అవకాశములను ఇప్పటికిని కల్గింపలేదు. కాని మాకు రాష్ట్రంవద్దు, మేము తమిళుల తోనే మధురలోనో, మద్రాసులోనో మంత్రివర్గమునకూ వ్యాయస్థానానికి ప్రదానములు వాదిస్తుంటామని రాజాజీకిగాని, నెహ్రూ

## నాగపూరులో మరాఠీల 'శ్రీబాగ్' ఒడంబడిక

గారికిగాని నెల్లూరువారు మహాజర్లను పంపుకో లేదు. ముందేమిజరుగునో చూడవలసియున్నది.

కర్నూలునుండి ముఖ్యస్థానమును తీసుకెళ్లి సర్కారులలోనుంచితే మేము విడిపోతాము, మాకు ఆంధ్రరాష్ట్ర మక్కర్లేదని రాయలసీమ నాయకులు కొందరుమాత్రం గడచినవారము కూడ నిష్కర్షంగా ప్రకటించినారు. శ్రీబాగు ఒడంబడికను పూజింపవలసినవారుకూడ కొందరు రాయలసీమలో ముఖ్యపట్టణమేమిటి యని రెండుమాసాలుగా హేళనచేసియున్నారు.

ఈలాంటి వినోదాలు బొంబయిరాష్ట్రములోగూడా కన్పిస్తూనేవున్నవి. కొన్నికొన్ని అంశములను పరిశీలింతము.

బొంబయి శాసనసభ ( రెండుమందిరాలు ) లో ముఖ్యముగా హిందీభాషలో, హిందీరాని సభ్యులు వారివారి ప్రాంతభాషలలో మాటలాడవీలగునట్లు మంత్రివర్గము ఒకబిల్లును తయారుచేసి ప్రభుత్వగెజెటులోగూడ నుమారు ఆరుమాసాలక్రితం ప్రకటింపించియుండెను. కాని, బిల్లు ప్రకటితమైనపిమ్మట ఒక మహారాష్ట్రమంత్రి తన ప్రతికూలభావాన్ని రహస్యంగా ముఖ్యమంత్రికి తెలియజేసెను. హిందీకి ఇప్పుడుండి ప్రాధాన్యమిస్తే బొంబయినగరం, పరిసరాల హిందీభాషావాదుల పలుకుబడిలోనికి వచ్చునని, కుదరకు బొంబయినగరవాసులలో బొంబయినగరాన్ని మహారాష్ట్ర ముఖ్యనగరం చేసికోటానికి ప్రాతికూల్యం ఏర్పడవచ్చునని ఆ మహారాష్ట్ర మంత్రిచెవిలో ఎవరో ఊదిరని అనుకుంటారు. ఎలాగైతేనేమి బొంబయి శాసనసభలో ఆంగ్లభాష బోరుగ నడుస్తోంది ప్రాంతీయ భాషలతోపాటు. ఏముఖ్యమంత్రియూ, మరి మైదార్గులో మాత్రం హిందీలో మాట్లాడుకుంటారు. హిందీ సామాన్యంగా అందమందికి బాగుగ తెలియును. కాని ఈ మరాఠీ - గుజరాతీ వైషమ్యములవల్ల హిందీభాష వెనుకబడి పోయింది.

● కొరత 5 పేజీలో



అక్టోబరు 25, 26 తేదులందు నాగపూరులో అఖిలభారత తంతితపాలాశాఖ మహాసభ జరిగిన సందర్భంలో ఆంధ్ర ప్రతినిధులు 45 మంది మధ్యప్రదేశ్ గవర్నరు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారిని కలుసుకున్నప్పుడు తీయబడ్డ ఛాయాచిత్రం — ఈ మహాసభకు నెల్లూరుజిల్లానుండి పదిమంది ప్రతినిధులు హాజరై "పోస్టాఫీసు" అనే ఆంగ్ల ఏకాంకికను గూడా ప్రదర్శించారు.

మహాత్రిఫలాది తైలము
* * * *
రక్తపోటు — విద్రాభంగం — శిరోభ్రమ — మనోదౌర్బల్యములకు
డాక్టర్ సి. రామయ్యంగారు,
కల్యాణాశ్రమము — నెల్లూరు.

పాత్రుడుగారి బాల సంజీవిని (Regd.)
పిల్లల లివర్ & ప్లీను వ్యాధులను నివారించును.
డాక్టరు పిళ్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు 4. ఫోన్ నెం 85254 నం.
బ్రాంచి: 7, సారంగపాణికోవిల వీధి - కుంభకోణము.
అన్ని మందుల షాపులలోను దొరుకును

